క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ అభ్యర్థి జగన్‌మోహనరావు ప్రచారం

నందిగామ టౌన్: పట్టణంలోని ఐదోవార్డులో నందిగామ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు మంగళవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ కుమార్ తెలిపారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం ఏడు గంటలకు శివాలయం వద్ద నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. వార్డుపరిధిలోని మెయిన్‌బజార్, వాసవీ మార్కెట్, హాస్పిటల్‌రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తారని వివరించారు. నాయకులు,కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

సేంద్రియ పద్ధతులపై శిక్షణ



గరికపాడు(జగ్గయ్యపేట): రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులు అలవర్చుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) కోఆర్డినేటర్ కృష్ణంరాజు సూచించారు. గరికపాడులోని కేవీకెలో సోమవారం 'సహజ వ్యవసాయంపై' ఆరు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణా తరగతులను ప్రారంభించారు. ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. అనంతరం అజోలా, వానపాముల ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

విశేష పూజలు

నందిగామ: పట్టణంలోని రామలింగేశ్వరనగర్‌లో అయ్యప్పస్వామి వారి ఆలయంలో స్వామివారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తరా నక్షత్రం నేపథ్యంలో వేకువ జామినే స్వామివారికి పంచామృత అభిషేకాలు చేశారు. అనంతరం విశేష పూజలతో పాటు పుష్పాభిషేకం నిర్వహించారు. పెద్దసంఖ్యల్లో భక్తులు పాల్గొన్నారు.

కన్నులపండువగా స్వామివారి కల్యాణం



నందిగామ: మండలంలోని మాగల్లు వైకుంఠ నారాయణక్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవం సోమవారం కన్నులపండువగా సాగింది తొలుత స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రూ.25 వేలు విరాళం

తిరుమలగిరి(జగ్గయ్యపేట): ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలగిరిలోని వాల్మీకోద్భవ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి బెంగుళూరుకు చెందిన దాములూరు శ్రీనివాస్ ఆదిత్య దంపతులు రూ. 25,116 అందజేశారు. ఈ మేరకు నగదును ఆలయ ఏసీ దాసరి శ్రీరామవరప్రసాదరావుకు సోమవారం అందజేశారు. దాతల విరాళంతో ఆలయానికి మెట్ల మార్గం నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ర్యాంప్ ఏర్పాటు చేస్తామని ఏసీ తెలిపారు. దాతలను సత్కరించారు. కార్యక్రమమంలో ఆలయ చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, అర్చకులు పాల్గొన్నారు.

పేటలో అభివృద్ధి పరుగులు

- జగ్గయ్యపేట పట్టణాభివృద్ధిపై ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ ఉదయభాను ప్రత్యేక దృష్టి
- రూ.40కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి పనులు
- సీసీరోడ్లు, డ్రైనేజీలు, పైపులైన్ల నిర్మాణం
- పెరిగిన మౌలికవసతులు
- హర్షం వ్యక్తం చేస్తున్న జగ్గయ్యపేట వాసులు



రూ.3 కోట్లతో ఆధునీకరించిన జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రి (సీహెచ్‌సీ)



రూ.14 కోట్లతో నిర్మించిన జగ్గయ్యపేట- చిల్లకల్లు నాలుగు లేన్ల రోడ్డు



జగ్గయ్యపేటలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 150 అడుగుల జాతీయజెండా



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పట్టణం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. జగ్గయ్యపేట అభివృద్ధిపై ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రత్యేక దృష్టిసారించడంతోపాటు రాష్ట్ర, జిల్లాస్థాయిలో తనకు ఉన్న పరిచయాలతో కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి పట్టణాన్ని అభివృద్ధిపథంలో నడిపించారు. పట్టణ ప్రజల కనీస అవసరాలైన మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్య, వైద్యసేవలను మెరుగుపరచడంతోపాటు పట్టణాభివృద్ధికే తలమానికంలా నిలిచేలా ఊరచెరువు అభివృద్ధి..150అడుగుల జాతీయ జెండా ఏర్పాటుతో పేట పట్టణాభివృద్ధిపై చెరగనిముద్ర వేశారు. సంక్షేమం, అభివృద్ధి జోడుగుర్రాలుగా భావించి జగ్గయ్యపేట పట్టణాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న నేపథ్యంపై ప్రత్యేక కథనం.

జగ్గయ్యపేట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ..

జగ్గయ్యపేట పురపాలక సంఘంలో ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర నేతృత్వంలోని ప్రస్తుత కౌన్సిల్ ఏర్పడిన రెండేళ్లలో ఇప్పటివరకు 31 వార్డుల్లో రూ 27.27కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇది 41ఏళ్ల పేట మున్సిపల్ చరిత్రలో రికార్డు. రాష్ట్రంలోని 111 మున్సిపాలిటీల్లో రెండేళ్ల వ్యవధిలో రూ.27.27 కోట్ల అభివృద్ధిపనులు చేపట్టిన ఏకైక మున్సిపాలిటీ జగ్గయ్యపేటే కావడం గమనార్హం. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే, విప్ సామినేని ఉదయభాను పేట అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ తీసుకుని, పట్టణాన్ని అన్నిరంగాల్లో ప్రగతిపథంలో నడిపించారు.

రూ.4కోట్లతో ఆస్పత్రి అభివృద్ధి..

సీహెచ్‌సీగా ఉన్న ప్రభుత్వాస్పతిలో రూ.4కోట్లతో అదనపు గదుల నిర్మాణం, ఆవరణలో అంతర్గత రహదారులు, క్యాంటీన్, మార్చురీ ఆధునికీకరణ, 30 పడకల నుంచి 50 పడకలకు పెంపు, ఇన్,అవుట్ ప్రధాన గేట్ల ఏర్పాటు, ద్వారం వద్ద మినీ వాటర్ ఫౌంటెయిన్ నిర్మాణం చేపట్టారు. ఊరచెరువును రూ.3.50కోట్లతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశారు.

రూ.6.62కోట్లతో సీసీరోడ్ల నిర్మాణం

జగ్గయ్యపేట పట్టణంలో రూ.1.90కోట్లతో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించారు. రూ.60లక్షలతో ఉక్కు కళావేదిక(టౌన్‌హాల్) అభివృద్ధి చేశారు. రూ.4.15కోట్లతో 18.20కిలోమీటర్ల పొడవున డ్రెయిన్లు, రూ.6.62కోట్లతో 10.52 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టారు. ప్రజలకు మంచినీటిని సరఫరా చేసేందుకు రూ.96లక్షలతో 14.22 కి.మీ పొడవైన మంచినీటి పైపులైన్ వేశారు. చెరువు బజారులో రూ.53 లక్షలతో రెండు బ్రిడ్జిలు నిర్మించారు. మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. చైర్మన్ ఛాంబర్, ఇంజనీరింగ్ విభాగాల రీమోడల్ చేశారు. కొత్త రైతుబజారు వద్ద మరుగుదొడ్లు నిర్మించారు. మున్సిపల్ స్థలాలకు బోర్డులు, పార్కులో, కొత్త రైతుబజారు వద్ద టాయిలెట్ల నిర్మాణం తదితర అనేక అభివృద్ధి పనులు చేపట్టారు.

రూ.14కోట్లతో నాలుగు లేన్ల రోడ్డు..

రూ.14 కోట్లతో జగ్గయ్యపేట- చిల్లకల్లు వరకు ఐదు కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్డు నిర్మించడంతోపాటు రూ.1కోటితో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రూ.ఒక కోటితో ఊరచెరువు చుట్టూత గ్రీనరీ, పట్టణంలో పలు చోట్ల హైమాక్స్ లైట్ల ఏర్పాటు, స్మశానవాటికల అభివృద్ధి చేశారు. గేట్ వే ఆఫ్ ఆంధ్రాగా ఉన్న జగ్గయ్యపేట 31వవార్డు విష్ణుప్రియనగర్‌లో రూ.60లక్షల వ్యయంతో 150 అడుగుల ఎత్తులో రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతీయ జెండా స్తూపం ఏర్పాటు చేశారు. రూ.50 లక్షలతో పార్కు, ప్రహరీ నిర్మాణం చేపట్టారు. రూ.2 కోట్లతో జగనన్న కాలనీల్లో పైపులైన్లు పనులు చేపట్టారు. రూ.1కోటితో జాతీయ రహదారిపై హైవే బస్టాండ్ నిర్మించారు.

రూ.3.50కోట్లతో కల్యాణ మండపం..

రూ.2.50కోట్లతో పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన టీటీడీ కల్యాణ మండపం నిర్మాణం, రూ.1కోటితో కల్యాణ మండపంలో డైనింగ్ హాల్ నిర్మాణం పనులు చేపట్టి ఇటీవల ప్రారంభించారు. రూ.15లక్షలతో కమ్యూనిటీ హాలు, రూ.45లక్షలతో డీఎంఎఫ్‌టీ ఎక్స్‌టెన్షన్ సీసీరోడ్డు, రూ.10లక్షలతో మొక్కలు నాటి ట్రీ గార్డ్‌లు ఏర్పాటు చేశారు. రూ.4.98లక్షలతో సిమ్మింగ్‌పూల్‌కు మరమ్మతులు చేపట్టారు. రూ.25లక్షలతో పైపులైన్, రూ.15లక్షలతో జిమ్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటు, రూ.40లక్షలతో ఫుట్‌పాత్‌ల నిర్మించారు. రూ.15లక్షలతో హెడ్‌వాటర్ వర్క్స్‌కు మరమ్మతులు చేపట్టి మంచినీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను జగ్గయ్యపేట పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించి, ఇలా కోట్లాది రూపాయలతో పట్టణాభివృద్ధి కోసం అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేయడంపై జగ్గయ్యపేటవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జగ్గయ్యపేటను అభివృద్ధిపథంలో నడిపించిన ఎమ్మెల్యే సామినేని ఉదయభానును మరోసారి గెలిపించుకోవడం ద్వారా ప్రగతి రథసారధికి అండగా నిలుస్తామని చెబుతున్నారు.



రూ.3.50కోట్లతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దిన ఊరచెరువు



జాతీయ రహదారిపై రూ.1కోటితో నిర్మించిన హైవే బస్టాండ్



రూ.90లక్షలతో జగనన్న కాలనీలో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్

ఉత్సాహంగా హోలీ సంబరాలు

జగ్గయ్యపేట అర్బన్: హోలీ పండుగ సంబరాలు పట్టణ ప్రజలు సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. చిన్నాపెద్దా అనే బేధం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. స్థానిక మార్కెట్ యార్డులో గౌరీబాయి సేవా సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు నిర్వహించారు.సంఘ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి లాహోరి బద్దూనాయక్ నాయకత్వంలో ఆనందంగా రంగులు జల్లుకుంటూ డీజే పాటలతో నృత్యాలు చేశారు. మహిళలకు కాట్‌వాక్ పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరైన ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్, హైకోర్టు ఏజీపీ దిలీప్ గిరిజనులకు న్యాయపరంగా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం శంకర్‌నాయక్, దిలీప్‌లతోపాటు రిటైర్డ్ సబ్‌రిజిస్ట్రార్ రాజు నాయక్, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ బద్దూనాయక్, పేట, పెనుగంచిప్రోలు మండలాల ఎంఈవోలు ఎల్.చిట్టిబాబు, రవీంద్రనాయక్ తదితరులను ఘనంగా సన్మానించారు. గౌరీబాయి సేవా సమితి ప్రతినిధులు బి.కృష్ణానాయక్, శివరామ్‌నాయక్, ఏఎంసీ వెంకటేశ్వరనాయక్, మోహన్‌దారియా, డాక్టర్ శ్రీనునాయక్, బి. శ్రీనునాయక్, ప్రేమనాథ్, పాండు, మహిళలు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: హోలీ సంబరాలను మండల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఒకరికొకరు రంగులు పూసుకొని, రంగు నీళ్ల చల్లుకోవడంతో పాటు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు.



హోలీ సంబరాల్లో శంకర్‌నాయక్, హైకోర్టు ఏజీపీ దిలీప్, గౌరీబాయి సేవాసంఘం సభ్యులు



కంచికచర్లలో హోలీ సంబరాల్లో డ్యాన్స్‌లు చేస్తున్న యువతీ యువకులు



జుజ్జూరులో హోలీ వేడుకల్లో మహిళల సందడి

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల : మండల ప్రజలు హోలి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కులమతాలకతీతంగా అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని సందడి చేశారు.

కంచికచర్ల సూర్యానాయక్ తండాలో సుగాలీలు హోలీ పండుగ జరుపుకున్నారు. రంగులు చల్లుకుంటూ డీజే పాటలతో డాన్స్‌లు వేసారు. మండలంలోని గ్రామాల్లో విద్యార్థులు, యువకులు, వృద్ధులు హోలీపండుగను ఘనంగా జరుపుకున్నారు.



పెనుగంచిప్రోలులో ....

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు సోమవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రంగాపురం, చెన్నారావుపాలెం, తిమ్మాపురం, అల్లూరు, వీరులపాడు, చట్టన్నవరం, జుజ్జూరు గ్రామాల్లోని సుగాలీలు ఉదయం నుంచే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఆయా వేడుకల్లో జుజ్జూరు సర్పంచి రమావత్ కోటి, చిన్నారులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 18కుటుంబాలు



చిల్లకల్లులో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి సాదరంగా స్వాగతం పలుకుతున్న విప్ ఉదయభాను

జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు గ్రామానికి చెందిన 15కుటుంబాలు సోమవారం టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించిది వైఎస్సార్ సీపీయేనని గుర్తుచేశారు. పార్టీలో చేరిన వారిలో గోళ్ల రామకృష్ణ, విశ్వనాథం, రమేష్, జంగాల శ్రీనివాసరావు, ఆవుల గోవింద్, పట్టా పుల్లయ్య, పట్టా నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గ్రామనాయకులు ముత్తినేని శిరి, వేణుగోపాల్, ఇజ్రాయిల్, జానకిరామయ్య ఉన్నారు. అదేవిధంగా తిరుమలగిరి గ్రామానికి చెందిన దర్శి గోపి, వెంకటేష్ యాదవ్, లింగగిరి వీరబాబు టీడీపీని వీడి ఉదయభాను సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయన ఘనంగా స్వాగతం పలికారు.

ముఖ్యనాయకులతో ఆత్మీయ సమావేశం..

రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా ప్రతిఒక్కరు పని చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. మండలంలోని తిరుమలగిరి, చిల్లకల్లు, గుండబోయినపాలెం, బండిపాలెం, పోచంపల్లి గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. విప్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు శక్తి వంచన లేకుండా పార్టీ విజయానికి పనిచేయాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకుడు నూతలపాటి హనుమయ్య, పార్టీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్‌గౌడ్, గ్రామకన్వీనర్లు కరిశ ఇజ్రాయిల్, సుంకర వేణుమోహనరావు, బండి రంజిత్‌కుమార్, ఈపూరి రామిరెడ్డి, తిరుపతమ్మ, తిరుమలగిరి ఆలయ చైర్మన్లు జంగాల శ్రీనివాసరావు, కొమరగిరి భరద్వాజ్, కేడీసీసీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా, ఏఎంసీ వైస్ చైర్మన్ గూడపాటి శేషయ్య, సచివాలయ కన్వీనర్ సయ్యద్ షాబుద్దిన్, సర్పంచి బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ పెదవల్లి పరమేశ్వరరావు, మాజీ సర్పంచి సంపత విజిత, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అవగాహన అవసరం

నందిగామ టౌన్: బూత్‌కన్వీనర్‌లు, కమిటీ సభ్యులు ఓటర్ల జాబితాపై అవగాహన కలిగిఉండటంతో పాటు ప్రతీ ఓటరుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ కుమార్ సూచించారు. స్థానిక శ్రీకరం కళ్యాణ మండపంలో సోమవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పని చేయాలని కోరారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు నిత్యం ప్రజలలో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వ పాలనకు మన ప్రభుత్వ పాలనకు మధ్య తేడాను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి చెప్పాలని సూచించారు. పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు వేమా సురేష్‌బాబు, నువ్వుల విశ్వనాధం, నన్నపనేని నరసింహారావు, రాయల నరసింహారావు, రామిరెడ్డి సీతయ్య, వైఎస్ఎన్ ప్రసాద్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, బూత్ కన్వీనర్‌లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

పసుపుకుంకుమ బండ్లరాకకు సహకరించాలి

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): శ్రీతిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్లలో ప్రధాన ఘట్టమైన అమ్మవారి పుట్టినిల్లు అనిగండ్లపాడు నుంచి మార్చి 28న పెనుగంచిప్రోలు వచ్చే పసుపుకుంకుమ బండ్ల రాకకు గ్రామస్తులంతా సహకరించాలని నందిగామ ఏసీపీ డాక్టర్ రవికిరణ్ కోరారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పసుపుకుంకుమ బండ్లు కార్యక్రమానికి సంబంధించి గ్రామస్తులతో సోమవారం ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ రవికిరణ్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అందరూ ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ అమ్మవారి బండి వెనుక గ్రామంలో ఒప్పందం ప్రకారం ఈఏడాది వైఎస్సార్ సీపీ బండ్లు, తరువాత టీడీపీ బండ్లు వస్తాయన్నారు. తహశీల్దార్ వి.అమ్మాజీ, జగ్గయ్యపేట సీఐ జానకిరామ్, ఎస్ఐ పి.రాంబాబు, ఆలయ ఈఈ వైకుంఠరావు, ఏఈఓ తిరుమలేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు జాన్‌మియా, గ్రామ నాయకులు వూట్ల లక్ష్మయ్య, గంగూరి ప్రసాద్, దోసపాటి దానయ్య, బొశెట్టి బ్రహ్మం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ రవికిరణ్

అమ్మవారికి బోనాల సమర్పణ



అమ్మవారికి బోనాలు తెస్తున్న భక్తులు



తొలిబోనం సమర్పించేందుకు తరలివచ్చిన నెడ్‌కాప్ చైర్మన్ రవికుమార్ దంపతులు, ఎస్సీకాలనీ వాసులు

పెనుగంచిప్రోలు: శ్రీతిరుపతమ్మ అమ్మవారి చినతిరునాళ్లకు మొదటిరోజు సోమవారం పలు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మునేరులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేశఖండనశాలలో భక్తులు తలనీలాలు ఇచ్చారు. మునేరులో నీరు లేకపోవడంతో ఆలయ అధికారులు భక్తుల కోసం తాత్కాలికంగా జల్లుస్నానాలు ఏర్పాటు చేశారు. వేల సంఖ్యలో వచ్చిన భక్తులు అమ్మవారికి పాలు, పొంగళ్లతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

అమ్మవారికి తొలి బోనం సమర్పణ..

పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మవారికి ఆలయ సమీపంలోని ఎస్సీకాలనీ వాసులు, చింతయ్య వారసులు చిన్నతిరునాళ్ల మొదటి రోజున తొలిబోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో నెడ్‌కాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, సర్పంచి వేల్పుల పద్మకుమారి, ఆలయ పాలకవర్గ సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

వాహనాల విస్తృత తనిఖీ

పెద్దాపురం(వీరులపాడు): మద్యం, నగదు అక్రమ రవాణాకు పాల్పడితే సహించేది లేదని నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. మండలంలోని పెద్దాపురం గ్రామ సమీపంలోని సరిహద్దు చెక్ పోస్టు వద్ద సోమవారం ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రతీ చెక్‌పోస్టు వద్ద వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. నగదు, మద్యం, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది కూడా బాధ్యతగా నడుచుకోవాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐ మహాలక్ష్మణుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దాపురం చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

28న రాజగోపురం ప్రతిష్ఠ

కంచికచర్ల : శ్రీసీతారామాంజనేయస్వామి దేవస్థానంలోని రాజ్యలక్ష్మీదేవి ఆలయంలో ఈనెల 28వ తేదీన విమాన శిఖర, రాజగోపుర ప్రతిష్టామహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా సోమవారం యోగశాలలో హోమాలు నిర్వహించారు.